ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -355 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 1 ఏప్రిల్ 2025

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు
# రద్దుచేయండి

- ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ
- ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన
- సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన
- పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు



**మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" మిగతాది 2లో...

# రిజిస్ట్రేషన్లకు సరికొత్త విధానం...

## గంటల తరబడి వెయిటింగ్‌కు చెల్లుచీటీ
### ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుంటే చాలు

- రేపటి నుంచే శ్రీకారం
- అతితక్కువ సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి
- తొలివిడతలో జిల్లా కేంద్రాల్లో అమలుకు యోచన
- అవగాహన సదస్సులను నిర్వహించే ఆలోచన

**అమరావతి, మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల కార్యాలయాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఇక ఉండదు. ప్రజలకు అనుకూలమైన సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి ఆస్తుల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవచ్చు. ఈ తరహా నూతన విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఈ సేవలను అందుబాటులోకి మిగతాది 2లో...





2లో

## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ
- సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు
- ప్రస్తుతం పీఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా విధులు

## ఎపిలో 51 కరువు మండలాల ప్రకటన
### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు.


2లో

## చంద్రబాబు ఆలోచనలు అద్భుతం

- ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు
- అరకు కాఫీ కేఫ్‌లు విస్తరిస్తున్న తీరు బాగుంది
- పారిస్‌లో అరకు కాఫీ స్టాల్‌పై ట్వీట్ చేసిన బిజినెస్‌మన్


2లో

# ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ నగరం



- బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది: మంత్రి లోకేశ్
- 10 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి
- తాజ్-వరుణ్ బే శాండ్స్ హోటల్ కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



**విశాఖపట్టణం,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
"బ్రాండ్ బాబు తిరిగి వచ్చాడు... దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది. ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10 నెలల చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం. వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగాం" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.
మిగతాది 2లో...

## చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలి



- పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని అంబటి వ్యాఖ్య
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ

2లో


2లో

## మయన్మార్ కు భారత్ మరింతసాయం

- భారీ భూకంపాలతో అతలాకుతలం
- మరోసారి సాయం పంపిన భారత్
- 30 టన్నుల విపత్తు సాయం నౌకల్లో తరలింపు
- ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ ఆ 3 గంటలు ?


2లో

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- -సింఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ


3లో

## హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- - విద్యార్థుల పోరాటం అభినందనీయం
- -కేటీఆర్


3లో

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దుచేయండి

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

**మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి నిధి తివారీని నియమిస్తూ సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన నిధి తివారీ ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మార్చి 29న వెలువడిన ఉత్తర్వుల ప్రకారం, కో–టెర్మినస్ ప్రాతిపదికన ప్రైవేట్ కార్యదర్శిగా తివారీ నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.

## మయన్మార్ కు భారత్ మరింతసాయం

**•ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్**

**మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**

భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు అంతర్జాతీయ సహాయం అందించడంలో భారత్ ముందువరుసలో ఉంది. బాధిత దేశానికి యుద్ధ ప్రాతిపదికన సహాయ సామాగ్రి అందజేసేందుకు 'ఆపరేషన్ బ్రహ్మ' పేరిట భారత్ హుటాహుటిన రంగంలోకి దిగింది.

శుక్రవారం మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించగా, శనివారం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు భారీ సహాయాన్ని పంపించడం జరిగింది. ఆదివారం కూడా 30 టన్నుల విపత్తు సహాయాన్ని తరలించారు. వివిధ రకాల ఆహార వస్తువులతో పాటు వైద్య సామాగ్రిని యాంగోన్‌కు పంపించారు.భారత నావికాదళ నౌకలు ఐఎన్ఎస్ కర్మ్ముక్, ఎల్ సీ యూ 52 లలో 30 టన్నుల సాయాన్ని పంపినట్లు విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాధిత దేశానికి సహాయం అందించే ఈ కార్యక్రమానికి 'ఆపరేషన్ బ్రహ్మ'గా నామకరణం చేశారు. ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మయన్మార్, థాయ్ లాండ్‌లో శుక్రవారం రెండు సార్లు శక్తివంతమైన భూకంపాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. 7.7, 7.4 తీవ్రతతో భూకంపాలు సంభవించగా, భారీ భవనాలు కుప్పకూలాయి. దాదాపు 1700 మందికిపైగా మృత్యువాత పడగా, వందలాది మంది క్షతగాత్రులయ్యారు. వందలాది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు.ఈ క్రమంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మయన్మార్‌లో భూకంపాలు సంభవించగానే భారత ప్రధాని మోదీ విపత్తుపై ఆరా తీశారు. మయన్మార్‌కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఎపిలో 51 కరువు మండలాల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024–25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ– నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు–, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## చంద్రబాబు ఆలోచనలు అద్భుతం

### ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు

**మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**

న్యూఢిల్లీ, : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరు బాగుందని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

## రిజిస్ట్రేషన్లకు సరికొత్త విధానం...

తీసుకురావాలని ఆ దిశగా అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. అందుకోసం స్లాట్ బుకింగ్ విధానాన్ని స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖఅమలు చేయబోతుంది. ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి సకాలంలో రిజిస్ట్రేషన్ చేసేలా సరికొత్త విధానాన్ని తీసుకువస్తుంది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోంది. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూడా ఇప్పటికే సంబం ధిత శాఖ ఉన్నతాధికారులు పూర్తి చేశారు. అయితే తొలి విడతలో జిల్లా కేంద్రాల్లో ఉండే ఆర్వో కార్యాలయాల్లో మాత్రమే కొత్త విధానాన్ని అమలు చేయబోతుంది. ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా అన్నీ రిజిస్ట్రేషన్ కార్యాలయా ల్లో అమలు చేస్తే కొత్త సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్న యోచనతో దశలవారీగాఈ ప్రక్రియను రాష్ట్రంలోని అన్నీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేసేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు. మరో 24 గంటల్లో అందుబాటులోకి రానున్న స్లాట్ బుకింగ్ విధానంపై రాష్ట్రవ్యాప్తంగా అన్నీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవగాహన కల్పించేందుకు ఉన్నతాధికారులు ఏర్పాట్లు కూడా చేయబోతున్నారు.

### ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకుంటే చాలు

రిజిస్ట్రేషన్లకు సంబంధించి ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకుంటే చాలు వారికి అనుకూల మెన సమయంలో రిజిస్ట్రేషన్ కార్యాలయా నికి వచ్చి సంబంధిత ఆస్తులు, అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించి రిజిస్ట్రే షన్ల ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఇప్పటి వరకు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో గంటల తరబడి వేచి ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి వచ్చేది. అందుకోసం ముందు రోజు నుంచే సంబంధిత ఆస్తుల రిజిస్ట్రేషన్ ప త్రాలను సిద్ధం చేసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజేసి ఒకటి రెండురోజుల పాటు తిరగాల్సి వచ్చేది. దీంతో కొన్ని సందర్భాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం క వాడా జరుగుతూ వస్తుండేది. ఇటువంటి సాంకేతిక పరమైన సమస్యను రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం గంటల తరబడి వేచి ఉండే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ముంద స్తుగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అందుబా టులోకి తీసుకువస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటే చాలు వారికి అనుకూలమైన సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.

# ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ నగరం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ బీచ్ రోడ్డులో తాజ్–వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హోటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్–వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లూలూ వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి" అని మంత్రి లోకేశ్ అన్నారు.

**విశాఖలో ఐటీ ద్వారా 5లక్షల ఉద్యోగాలు...**

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబు నాయుడు గారిని 53 రోజులు జైలులో నిర్బంధించినప్పుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. మా అధినేత చంద్రబాబు రామతీర్థం వెళుతుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు.

ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేశ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5 ఏళ్లలో 50 వేల హోటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తి కాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

**విశాఖను ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం...**

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో రూ. 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హోటల్, గ్రేడ్–ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్–1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది.

ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హోటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్త తరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

**స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం...**

ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ. 8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది.

చంద్రబాబు నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఏపీ భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్–వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేశాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది.

ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఏపీకి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దాం.

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

**చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి**

**పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య**

**రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ**

**అమరావతి, మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

## ఇదేనా సనాతన ధర్మం?...

### దేవుడు అన్నీ గమనిస్తున్నాడు: రోజా



**అమరావతి, మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**

కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ టీటీడీని తప్పుబట్టారు. దీంతో సామాన్య భక్తులకు స్వామి దర్శనం మరింత దూరమవుతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బు ఉన్న వారికే దర్శన అవకాశం కల్పిస్తున్నారని... ఇదేనా కూటమి, పవన్ కల్యాణ్, బీజేపీ సనాతన ధర్మం? ఇదేనా చంద్రబాబు గారి నమూనా ప్రక్షాళన? అంటూ మండిపడ్డారు. భగవంతుడు అన్నీ గమనిస్తున్నాడు అంటూ రోజా ట్వీట్ చేశారు. 'ఏడుకొండల స్వామికి కునుకు కరవు' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కూడా రోజా పంచుకున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్: ఆ 3 గంటలు ?

**అమరావతి, మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**

: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణంపై పలు అనుమానాలు.. సందేహాలు వ్యక్తం కావటం తెలిసిందే. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో విజయవాడలో మూడు గంటల పాటు ఉండటం.. ఎక్కడ ఉన్నారన్న విషయంపై స్పష్టత లోపించటం తెలిసిందే. హైదరాబాద్ లో మార్చి 24న బైక్ మీద బయలుదేరిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం వెళ్లారు. అనంతరం ఆయన మరణించటం తెలిసిందే. ఈ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తోడు ఆయన బైక్ దెబ్బ తిని ఉండటం.. కొన్ని గాయాలతో ఉండటం లాంటివి మరిన్ని సందేహాలకు గురయ్యేలా చేశాయి. దీంతో అసలేం జరిగింది? ప్రవీణ్ మరణానికి కారణం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు ఏపీ పోలీసులు. అయితే.. విజయవాడకు చేరుకున్న ప్రవీణ్ కుమార్ దాదాపు మూడు గంటల పాటు ఎక్కడ ఉన్నారు? ఏం చేశారు? రాజమహేంద్రవరం వెళ్లటానికి ముందు జరిగిన పరిణామాల మీదనే ఫోకస్ చేశారు. ఈ క్రమంలో వందలాది సీసీ కెమేరాల్ని జల్లెడ వేశారు. ఈ క్రమంలో పలు కీలక అంశాల్ని పోలీసులు గుర్తించారు. తన



టూవీలర్ ను విజయవాడలోని రామవరప్పాడు రింగ్ కు 50 మీటర్ల ముందుగా నేషనల్ హైవేపై ఆపి.. పక్కన కూర్చున్న విషయాన్ని గుర్తించారు. విజయవాడకు సాయంత్రం ఐదు గంటలకే చేరుకున్న ఆయన రాత్రి 8.45 గంటలకు ఎనికేపాడు దాటినట్లుగా సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ క్రమంలో మూడు గంటలు ఎక్కడ? అన్న అంశాన్ని లెక్క తేల్చారు. అంతేకాదు.. విజయవాడలోకి ఎంట్రీ ఇవ్వటానికి ముందే గొల్లపూడి వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైన ఫుటేజ్ ప్రకారం బుల్లెట్ బైక్ సాక్షికంగా దెబ్బ తిన్న విషయాన్ని గుర్తించారు. అంతేకాదు.. 24 సాయంత్రం 4.45 గంటలకు విజయవాడ శివారు గొల్లపూడిలో పెట్రోల్ బంకుకు చేరుకొని.. అక్కడ పెట్రోల్ పోయించుకొని ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించిన విషయాన్ని గుర్తించారు. మహిళా సీఈఓ దావా పెట్రోల్ పోయించుకున్న అనంతరం కనకదుర్గ పై వంతెన.. వారధి మీదుగా బెంజ్ సర్కిల్ చేరుకున్నట్లుగా గుర్తించారు. సాయంత్రం 5.20 గంటల వేళలో రామవరప్పాడు రింగ్ కు కొద్ది దూరంలో బైక్ ఆపి కూర్చున్న ఆయనకు.. స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తాగునీరు ఇచ్చి.. పక్కనున్న పార్కులో కూర్చోబెట్టారు. తాను హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళుతున్నానని ఎస్ఐకు ప్రవీణ్ చెప్పారు. అయితే.. బైక్ హెడ్ లైట్ దెబ్బ తిని ఉండటంతో అప్పటికే బైక్ ఎక్కడో ప్రమాదానికి గురైనట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఫోటోను తీసుకున్నారు. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు అక్కడి పార్కులోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఎస్ఐ టీ తెప్పించి ఇచ్చారు. ఆ తర్వాత తన బైక్ మీద రామవరప్పాడు రింగ్ మీదుగా వెళ్లిపోయినట్లు గుర్తించారు. తాజాగా సేకరించిన సమాచారంతో విజయవాడలో మూడు గంటలు ఏం చేశారన్న మిస్టరీ వీడిపోయినట్లుగా చెప్పాలి.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం -సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది.



హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ - టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

## 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన - అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

## కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
## - విద్యార్థుల పోరాటం అభినందనీయం -కేటీఆర్




**హైదరాబాద్,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

## స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# హెచ్‌సీయూ కు సంబంధం లేదు

## అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి

## తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు- సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

## ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్



**హైదరాబాద్,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

# యువత కోసం పవన్ తపన

## ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**విశాఖపట్టణం,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**
యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వంసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
రంజాన్ పండుగ సందర్భంగా కర్నూలు నగరంలోని సంతోష్ నగర్ వద్ద ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఆయన అనంతరం వారిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు... స్నేహం, కరుణ, క్రమ శిక్షణ దయగుణాలకు రంజాన్ ప్రతీక గా నిలుస్తుందన్న ఎం.పి..అల్లా ఆశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..



## రంజాన్ పండుగ సందర్భంగా దర్గా, మసీదులు, ఈద్గాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రత పరమైన ఏర్పాట్లు





**కర్నూలు ప్రతినిధి మార్చి 31(రిపబ్లిక్ న్యూస్):**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. ముస్లిం సోదరులు ,దర్గా, మసీదులు ,ఈద్గాల వద్ద ప్రార్థనలు చేపట్టడంతో తగు జాగ్రత్తలు చేపట్టారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**పాణ్యం ప్రతినిధి, మార్చి 31 ప్రజా రిపబ్లిక్ న్యూస్.**
మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
రంజాన్ మాసమంత కటోర ఉపవాసాలు ఉండి అనంతరంరంజాన్ పండుగను భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్ర, జకాత్ చెల్లిస్తారు. ప్రతి ముస్లిం తనకున్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేస్తారు. తద్వారా నిరుపేదలు కూడాను సంతోషంగా పండగను జరుపుకుంటారు. ఈద్గాలలో ఈద్–ఉల్–ఫితర్ నమాజు చేసుకొని ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అనంతరంకుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొంటారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండ పోలీసు వారు బందోబస్తు నిర్వహించారు.



## దాతల సహకారంతో భక్తులకు చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్ పంపిణీ





**మహానంది, మార్చి 31,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని క్షేత్రానికి వచ్చే కర్ణాటక, మహారాష్ట్ర భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్ ఉచిత దర్శనం క్యూలైన్స్ మరియు దర్శనం అనంతరం బయటకు వెళ్ళు మార్గంలో ఏర్పాటు చేసారు. మజ్జిగ వితరణకు సహకరించిన దాత కల్లూరి రామలింగా రెడ్డి, నంద్యాల, వాటర్ బాటిల్స్ కు సహకరించిన దాత ఎన్ సి మోహన్ రెడ్డి(ప్రెసిడెంట్, రోటరీ క్లబ్), బాలకృష్ణ ( సెక్రటరీ రోటరీ క్లబ్), శివరామకృష్ణ (వీరభద్ర సప్లేర్స్) కోయలకుంట్ల మరియు మహానంది దేవస్థానం అర్చకులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యం.యల్,సి. ప్రమాణస్వీకార్యక్రమానికి రండి.

### తెలుగుదేశంపార్టీ కుటుంభ సభ్యులకు బి.టి.నాయుడు ఆహ్వానం

**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ రూపకర్త ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ, మానవ వనరులు, ఐ.టి. శాఖామాత్యులు గౌ,, శ్రీ నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, యం.యల్.ఎ. పల్లా శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో తేది 02-04-2025న మధ్యహ్నం 1. గంటకు వెలగపూడి అమరావతి అసెంబ్లీ హాల్ నందు యం.యల్.సి.గా రెండవసారి ప్రమాణస్వీకారం చేయనున్నట్లు బి.టి.నాయుడు తెలియజేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కర్నూలు జిల్లాకు చెందిన తెలుగుదేశంపార్టీ కుటుంభ సభ్యులైన మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, నియోజకవర్గముల ఇన్చార్జీలు మాజీ యం.యల్.ఎ.లు, మాజీ యం.యల్.సి.లు, పార్టీ తరుపున 2024లో పోటీచేసిన నాయకులు,, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ప్రభుత్వ పదవులు పొందిన వారు, పార్టీ పదవులలో ఉన్న వారు, కార్పోరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లు, పార్టీ అనుబంద కమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హాజరైన మీ యొక్క ఆశిస్సులను అందించి, ఆశీర్వదించ వలసినదిగా మనస్పూర్తిగా విజ్ఞప్తిచేయుచున్నాను.



# ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి -రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**
**కర్నూలు నగరంలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ప్రతినిధి, మార్చి 31: (రిపబ్లిక్ న్యూస్)**
ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నగరం లోని పాత ఈద్గాలో జిల్లా కలెక్టర్, ముస్లిం సోదరులతో కలిసి మంత్రి టీజీ భరత్ ప్రార్థనలు చేశారు..అనంతరం మంత్రి, కలెక్టర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ ఎంతో పవిత్రతతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. వర్షాలు బాగా కురిసి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేలా దీవించాలని అల్లాహ్ ను ప్రార్థించానని మంత్రి తెలిపారు..నిన్న ఉగాది, నేడు రంజాన్ పండుగలు రావడం సంతోషం అని, కర్నూలు నగరంలో కుల,మతాలకు అతీతంగా అందరూ అన్ని పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని మంత్రి పేర్కొన్నారు.. ఇలా హిందూ, ముస్లిం భాయీ భాయీ నినాదానికి ప్రతీక కర్నూలు నగరం అని మంత్రి పేర్కొన్నారు.



**త్యాగానికి ప్రతీక రంజాన్ : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**
త్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణ, ధార్మిక చింతన, నియమనిష్టలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారనిజిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

# సాంకేతిక ఆధారంగా నేరాల పై నిఘా

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ పనితీరు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ. సాంకేతిక ఆధారంగా నేరాల కట్టడి పై దృష్టి పెట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆఫీసు నుండి కర్నూలు జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ కెమెరా పనితీరు ను కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ తో నేరాలను నియంత్రించడానికి డ్రోన్ సాంకేతికతను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.
**డ్రోన్ కెమెరా గురించి...**
ఈ డ్రోన్ కెమెరా చెన్నై మార్స్ ఎయిరో( ఓపిసి) ప్రవేట్ లిమిటెడ్ కు చెందినది.



శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, వివిధ బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం , క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, సెన్సిటివ్/హాట్స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, వరదలు, భూకంపాల వంటి విపత్తు సమయాలలో రెస్క్యూ %ఈ% సహాయక చర్యలు చేపట్టుట, అనుమానితులను గుర్తించడం, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు , పండుగలు, ఉత్సవాలు, కర్ఫ్యూ లు, అత్యవసర సమయాలలో 5 కిలోమీటర్ల వరకు ఈ డ్రోన్ ప్రయాణించగలదు. నాటుసారా తయారీ,



పేకాట స్థావరాలు, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో అనుమానితులను, నగర శివారులలో చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై , రాత్రి సమయాలలో వాహనాల నెంబర్ల ను కూడా నైట్ విజన్ కెమెరాతో పర్యవేక్షిస్తుంది. వరదలు, రెస్క్యూ సమయాలలో పే లోడ్ టెక్నాలజీ తో బాధితులకు సహాయం అందించడానికి 5 కేజిల ఫుడ్ గానీ లేదా మెడికల్ వస్తువులు గానీ తీసుకెళ్ళగలదు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ డిస్పీ రమణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసుధన్ గౌడ్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 న కలెక్టరేట్ ముందు నిరసన - ఫ్యాప్టో





**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ముందు ఏప్రిల్ 2 వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు నిరసన కార్యక్రమం నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది. దానిని విజయవంతం చేయుట కొరకు నేటి ఉదయం 11గంటలకు ఎస్ టి యు భవన్ యందు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు ఫ్యాప్టో రాష్ట్ర కో ఛైర్మన్ కె. ప్రకాష్ రావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు జి హృదయ రాజు హాజరు కావడం జరిగింది. సమావేశం కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ సేవలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర కో ఛైర్మన్ కాకి ప్రకాష్ రావు మాటలాడుతూ కరోనా కాలం నుండి మరణించిన ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల పిల్లలకు ఇవ్వాల్సిన కారుణ్య నియామకాలు చేపట్టాలని ఫ్యాప్టో డిమాండ్ చేస్తుందని అందుకు గాను కారుణ్య నియామకాలు కొరకు ఎదురు చూస్తున్న వాళ్ళు కూడా నిరసన కార్యక్రమం లో పాల్గొనవలెనని, పి అర్ సి కమిటీ వేసి, ఐ అర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడు జి హృదయ రాజు మాట్లాడుతూ డి ఎ బకాయిలు చాల ఉన్నాయి, వాటిని వెంటనే ప్రకటించాలని, సరెండర్ లీవ్ బకాయిలు 2022 నుండి పెండింగ్ లో వున్నాయి. కొన్ని బకాయిలు ఈ నెలలో చెల్లించిన చాల వరకు పెండింగ్ లో ఉన్నాయి వాటిని చెల్లించటానికి రోడ్ మ్యాప్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.
ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ సేవలాల్ నాయక్ మాట్లాడుతూ ఫ్యాప్టో నిరసన కార్యక్రమం కొరకు జిల్లాలోని నలుమూల ల నుంచి ఉపాధ్యాయ మరియు ఉద్యోగులు హాజరు కావాలని కోరటం జరిగింది. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ భాస్కర్ గారు మాట్లాడుతూ ఫ్యాప్టో నిర్ణయించిన కార్యక్రమం విజయవంతం చేసి ప్రభుత్వం నకు ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల కోరిక ను తెలియచెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ సమావేశం యందుజిల్లా ఫ్యాప్టో ఆర్థిక కార్యదర్శి రంగన్న (ఎ పి టి ఎఫ్ 257),రవి కుమార్ (యు టి ఎఫ్), నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), గోకారి (ఎస్ టి యు), జనార్ధన్ (ఎస్ టి యు), శ్రీనివాస్ రెడ్డి (ఎ పి టి ఎఫ 1938), వెంకట రాముడు(డి టి ఎఫ్), నందీశ్వరుడు(బి టి ఎ) మరియు లక్ష్మయ్య (పి ఈ టి అసోసియేషన్)సమావేశం లో పాల్గొనడం జరిగింది.

## నల్ల రిబ్బన్ ధరించి ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)**
మత పెద్దలు, ముస్లిం సోదరులు. ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెల్పిన మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్
కర్నూలు, సోమవారం రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ నగరంలోని పలు ఈద్గాల్లో జోహారాపురం ఈద్ గా,గడ్డ ఈద్ గా, కొత్త బస్టాండ్ నందు ఉన్న పాత ఈద్గా లో జరిగిన ఈద్–ఉల్–ఫితర్ నమాజ్ లో హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్



మాట్లాడుతూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరారు.



# రికార్డుల నిర్వహణ, నవీకరణ సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**గ్రామ గ్రామాన సందర్శించి పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలి.**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పున: ప్రారంభించాలి.**

**ఎవరికి కేటాయించిన విధులను వారు క్రమశిక్షణతో నిర్వహించాలి.**

**ప్రతిరోజు బ్లూ కోర్ట్, డైల్ 100 విధులను పరిశీలించాలి.**

**కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడేవిధంగా చార్జిషీట్ దాఖలు చేయాలి.**








**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు రికార్డుల నిర్వహణ, నవీకరణ ప్రతిరోజు సరైన సమయంలో నిర్వహిస్తూ ఉండాలి అని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను విపియో ద్వారా పరిష్కరించే దిశగా వ్యవస్థను నిర్మించాలి అని తెలిపారు. ప్రతి గ్రామీణ సాయంత్రం సమయాలలో సిఐ స్థాయి ఎస్ఐ స్థాయి అధికారులు సందర్శిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తూ పరిష్కరించే దిశగా పోలీసు మీకోసం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. సిబ్బందికి ఎలాంటి సమస్యలున్నా ధైర్యంగా స్థిరపాలని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీలైనంత వరకు అన్ని పోలీసు కార్యాలయాలలో సిబ్బందికి వారాంతపు సెలవు పద్ధతిని అమలు చేసే విధంగా సిబ్బంది విధులను కేటాయించాలి. మండలంలో ఉన్న రౌడీ లపై సరైన రౌడీ షీట్లు ఏర్పాటుచేసి ప్రతిరోజు పర్యవేక్షించాలి అని తెలిపారు. గంజాయి పూర్తిగా నిర్మూలించే వరకు సమాచార వ్యవస్థను మరింత పటిష్టంగా మెరుగుపరచుకొని మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు. బ్లూ కోర్ట్, 100 డైల్ ప్రతిరోజు పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలైన నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ సరైన క్రమశిక్షణ, జవాబు దారితనం,అలవర్చుకోని, అవలంబించాలని నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి ఎప్పటికప్పుడు కోర్టుల నందు నిందితులకు నేరస్తులకు శిక్షలు పడేవిధంగా సాక్షులను సరైన సమయంలో కోర్టుల నందు హాజరు పరిచేలా చూసుకోవాలన్నారు. సిబ్బంది విధులు సీఐ మరియు ఎస్ఐ స్థాయి అధికారులకు మంచి పేరును వచ్చే విధంగా ఉండాలన్నారు. స్టేషన్ రిసెప్షన్ నందు ఎక్కువ ఫిర్యాదులు వచ్చే విధంగా సిబ్బంది ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సి ఐ డి సాయినాథ్, ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుపతి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# ఘనంగా ఇచ్చోడ మండలంలో ఈద్- ఉల్-ఫీతర్

**“వక్స్ బిల్లుకు “వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన. -రాష్ట్ర ఉన్నతి శ్రేయస్సు కొరకు ప్రత్యేకప్రార్థన.**

**ఈద్గాల వద్ద ప్రజా ప్రతినిధుల హాజరు,ముస్లింలకు “ఈద్” శుభాకాంక్షలు.**

**పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమంలోనూ“ఈద్” శుభాకాంక్షలు.**

**సిఐ, ఎస్సై, ల ఆధ్వర్యంలో ఈద్గాల వద్దప్రత్యేక బందోబస్తు.**










**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):-** ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమైన రంజాన్ సోమవారం నాటికి ఈదుల్ తోముగిసింది. ఇచ్చోడ మండల కేంద్రంతో , మాదాపూర్, ఇస్లాం నగర్,గ్రామాల్లోని ఈద్గాల వద్ద, ఈద్-ఉల్-ఫితర్నమాజ్ కొరకు పెద్ద సంఖ్యలో ముస్లింలుహాజరై ప్రార్థించడం జరిగింది. మరోవైపుకేంద్రప్రభుత్వం వఫ్ఫ్ బోర్డు బిల్లునుక్యాబినెట్ ఆమోదం కొరకుప్రతిపాదించడంతో, ఈద్గా వద్ద ముస్లింలునల్ల బ్యాడ్జీలను ధరించి బిల్లులువ్యతిరేకించడం జరిగింది. మండలకేంద్రంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఇచ్చోడ మండలంలోని గ్రామాల్లో ఈద్గాలు అలాగే గ్రామ ప్రజలుముస్లింలకు ఈద్ శుభాకాంక్షలుతెలపడంలో నిమగ్నం కావడం జరిగింది. మతసామర్స్యాలకు ప్రతీకంగా రంజాన్మాసం, పవిత్రత తో కూడిన పండుగకావడంతో, కుల మతాలకు తేడా లేకుండాపిల్ల పెద్ద, ప్రతి ఒక్కరు ముస్లిం సోదరులకుఅలై బలై చేస్తూ ఈద్ శుభాకాంక్షలుతెలపడం జరిగింది.

ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలోని” ఖుద్బ”అనంతరం ప్రత్యేక దువా కార్యక్రమంచేయడం జరుగుతుంది, 30 రోజులపాటురోజాలు ఉన్న ముస్లింలు చేతులెత్తి ఈదుల్ఫితర్ నమాజ్ అనంతరం” దువానిర్వహించడం జరుగుతుంది, ఈ దువాలుమదిని ఈదుగా జామి మస్జిద్ ఈద్గా కుసంబంధించిన మత గురువులు ప్రత్యేకంగా,రాష్ట్ర ఉన్నతి శ్రేయస్సు కొరకు ప్రత్యేకప్రార్థన చేయడం జరిగింది. అలాగే స్థానికఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తుపాతురాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రత్యేక దువనిర్వహించడం జరిగింది. అలాగే తెలంగాణరాష్ట్రంలోని అన్ని మతాల ప్రజల శ్రేయస్సు,ఆరోగ్యం, సంపద, లో అల్లాహ్, దీవించిసంరక్షించాలని కోరడం జరిగింది.మరోవైపు ఈద్ శుభాకాంక్షలు.

### సిఐ, ఎస్సై ల ఆధ్వర్యంలో ఈద్గాల వద్దప్రత్యేక బందోబస్తు.

ఈదుల్ ఫితర్ నిర్వహణకు ముస్లింలు పెద్దసంఖ్యలో ఈద్గాలవద్ద చేరడం”జరుగుతుందని, ఏలాంటి అవాంఛనీయసంఘటనలకు తావు ఇవ్వకుండా,ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్, భీమేష్, ఇచ్చోడ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో ఈద్గాల వద్ద, సివిల్ పోలీస్ లతోఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంజరిగింది, సుమారు రెండు గంటల పాటుపోలీస్ సిబ్బంది, ప్రక్రియ పూర్తయ్యే వరకుతమ విధులు నిర్వహించి, చివరికిపోలీసులు కూడా ముస్లింలకు ఈద్గాల వద్దశుభాకాంక్షలు తెలపడం జరిగింది. స్థానికమైనారిటీలతోపాటు మస్జిద్ కమిటీలబాధ్యులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు సబ్ఇన్స్పెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక

## పట్టాలుమీద పడుకొని మహిళ ఆత్మహత్యాయత్నం



**తిరుపతి,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** ఓ వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక ఓ మహిళ రైలు పట్టాలుమీద పడుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా కేంద్రంలోని కన్నయ్యనాయుడు కాలనీకి చెందిన ప్రియకు ముగ్గురు పిల్లలు. భర్త కూలీ పనులు చేస్తుంటే.. ప్రియ నాలుగు ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లాడి స్కూల్ ఫీజు కట్టేందుకు రెండు నెలల కింద రాజా అనే వ్యక్తి నుంచి రూ.10వేలు అప్పుగా తీసుకున్నారు. ఇందుకు గానూ ప్రతివారం రూ.3వేల చొప్పున రెండు నెలలు చెల్లించారు. అయినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని రాజా వేధించాడు. ఇప్పటివరకు కట్టిన మొత్తాన్ని వడ్డీ కింద జమ చేసుకున్నానని.. అసలు రూ10వేలు ఇచ్చి తీరాల్సిందేనని ప్రియను రాజా బెదిరించాడు. డబ్బులు చెల్లించాలని ప్రియకు ఫోన్ చేసి అసభ్యంగా తిడుతూ వేధించాడు. దీంతో అవమానం భరించలేక ఆదివారం మధ్యాహ్నం నాడు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంది. మెసానిక్ మైదానం సమీపంలోని రైల్వే పట్టాలపై పడుకుంది. అయితే మరో 15 నిమిషాల్లో రైలు వస్తుందనగా.. ప్రియను గుర్తించిన జ్ఞానరాజ్ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రియను బలవంతంగా పట్టాలపై నుంచి పక్కకు లాక్కెళ్లారు. అనంతరం ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుందో కారణాన్ని తెలుసుకున్నారు. ప్రియను వేధించిన రాజాపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని కోసం గాలింపు చేపట్టారు.

# అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహించే వారిపై కేసులు నమోదు





**- రూరల్ సీఐ కే ఫణిధర్. పలు కల్లు కాంపౌండ్స్ పై రైడ్**

**మావల, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ల నందు రెండు కేసులు నమోదు.**

**వీటితోపాటు నాలుగు కేసులు ఎక్సైజ్ శాఖకు అందజేత.**

**విడీసీలు ప్రభుత్వ అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహిస్తే కేసులు నమోదు.**

**అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి, చర్యలు.**






ఆదిలాబాద్ జిల్లా మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):- ప్రభుత్వ అనుమతులు లేకుండా కల్లు కాంపౌండ్స్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు రూరల్ సర్కిల్ పరిధిలో మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టి సావర్గం నందు కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్న నాగరాజుగౌడ్ అనే వ్యక్తిపై మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని, అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యాపలగూడ గ్రామం నందు విడిసి కి డబ్బులు చెల్లించి ప్రభుత్వ అనుమతి లేకుండా లైసెన్స్ లేకుండా కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్న దినేష్ గౌడ్ మరియు యాపిల్ కూడా వీడీసీపై కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ సీఐ కె ఫణిందర్ తెలిపారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంతోలి గ్రామం బంగారిగూడ గ్రామం బృందావన్ కాలనీ చిట్యాల బోరి గ్రామం నందు అక్రమంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్లు కాంపౌండ్లపై నాలుగు ఎక్సైజ్ కేసులు నమోదు చేసి ఎక్సైజ్ శాఖకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి కల్లు కాంపౌండ్లు నిర్వహించినా, అలాంటి అసాంఘిక కార్యకలాపాలు %ఎణజ% వాళ్ళు నిర్వహించినా, %ఎణజ% వారిపై కూడా కఠిన చర్యలు పోలీసు శాఖ కేసులు నమోదు చేయబడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ తో పాటు సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముంబై తొలి గెలుపు..

## కోల్‌కతాపై సునాయాస విజయం


రికెల్టన్ (62)

%వరుస పరాజయాలతో సతమమతమవుతున్న ముంబై ఇండియన్స్ స్వంత మైదానంలో జూలు విదిల్చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఘన విజయం సాధించింది (%ఖఖ= జం వీ×%). 8 వికెట్ల తేడాతో కోల్‌కతాను చిత్తు చేసింది. తొలి మ్యాచ్ ఆడుతున్న బౌలర్ అశ్వని కుమార్ 4 వికెట్లతో చెలరేగడంతో కోల్‌కతా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. స్వల్ప స్కోరును ముంబై బ్యాటర్లు సునాయాసంగా ఛేజింగ్ చేశారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో కోల్‌కతా టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ హార్దిక్ నమ్మకాన్ని నిలబెట్టిన ముంబై బౌలర్లు కోల్‌కతాను ఆదిలోనే దెబ్బతీశారు (%ఖూూ% 2025). 116 పరుగులకే ఆలౌట్ చేశారు. తొలి మ్యాచ్ ఆడుతున్న ముంబై బౌలర్ అశ్వని కుమార్ 4 వికెట్లు తీసి కోల్‌కతా పతనాన్ని శాసించాడు. రఘువంశీ (26), రమణ్‌దీప్ (22) మాత్రం 20కి పైన పరుగులు చేశారు. నరైన్ (0), డికాక్ (1), రహానే (11), వెంకటేష్ అయ్యర్ (3), రింకూ సింగ్ (17), మనీష్ పాండే (19), రస్సెల్ (5) విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో తొలి మ్యాచ్ ఆడుతున్న అశ్వని కుమార్ 4 వికెట్లు పడగొట్టాడు. దీపక్ చాహర్ రెండు వికెట్లు తీశాడు. బౌల్ట్, హార్దిక్, విఘ్నేష్ పుత్తూర్, శాంట్నర్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన ముంబై సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ (13) త్వరగానే ఔటైనా, మరో ఓపెనర్ రికెల్టన్ (62) అద్భుతమైన హాఫ్ సెంచరీతో చెలరేగి ముంబై విజయాన్ని సునాయాసంగా మార్చేశాడు. విల్ జాక్స్ (16) రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. సూర్యకుమార్ (27) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో కోల్‌కతా నిర్దేశించిన 117 పరుగుల లక్ష్యాన్ని ముంబై 12.5 ఓవర్లలోనే ఛేదించింది. ఆండ్రూ రస్సెల్ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. కాగా, ఈ సీజన్‌లో ముంబైకి ఇది తొలి విజయం కాగా, కోల్‌కతాకు ఈ సీజన్‌లో రెండో ఓటమి.

## వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..



రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్ధకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22-యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.

........

## ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి

### హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన



ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళ్లు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్లు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవసరం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయగలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.



## తొలి మ్యాచ్‌లోనే అశ్వనీ కుమార్ నాలుగు వికెట్లు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎంతో మంది యువ ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకొస్తోంది. తాజాగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ మరో యంగ్ ట్యాలెంట్‌కు గుర్తింపు తీసుకొచ్చింది. కెరీర్‌లో తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న ముంబై బౌలర్ అశ్వనీ కుమార్ ఆకట్టుకున్నాడు. వేసిన తొలి బంతికే వికెట్ తీశాడు. మొత్తం 3 ఓవర్లు వేసి 24 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఎవరీ అశ్వనీ కుమార్ అనే ఆసక్తి చాలా మందిలో మొదలైంది. 23 ఏళ్ల ఈ అశ్వనీ కుమార్ పంజాబ్‌లోని మొహాలీకి చెందిన వాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పంజాబ్ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాడు. 2022లో పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ ఆడాడు. ముఖ్యంగా షేర్-ఎ-పంజాబ్ టీ20 క్రికెట్ లీగ్‌లో సత్తా చాటి అందరి దృష్టిలో పడ్డాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతడి బౌలింగ్ చాలా మందిని ఆకట్టుకుంది. పంజాబ్ టీమ్ 2024లో అశ్వనీ కుమార్‌ను వేలంలో దక్కించుకుంది. అయితే అప్పుడు అశ్వనీకి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. 2025లో జరిగిన మెగా వేలంలో ముంబై టీమ్ అశ్వనీ కుమార్‌ను రూ.30 లక్షలకు దక్కించుకుంది. ఈ సీజన్‌లో ముంబై ఆడిన తొలి రెండు మ్యాచ్‌లల్లో ఆడే అవకాశం అశ్వనీకి రాలేదు. తాజాగా వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో అశ్వనీకి అవకాశం ఇచ్చారు. అందివచ్చిన అవకాశాన్ని అశ్వనీ చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. తొలి బంతికే కోల్‌కతా కెప్టెన్ అజింక్యా రాహానే వికెట్ తీశాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి కోల్‌కతా పతనాన్ని శాసించాడు.

## వొడాఫోన్ ఐడియాలో మరింత పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వాటా

రుణ భారంతో కుదేలైన మొబైల్ టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా (విఐ)లో వాటాను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే కంపెనీలో 22.6 శాతం వాటాతో ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా ఉండగా, కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనుంది. ఈ క్రమంలో ప్రభుత్వం దాదాపు రూ.37 వేల కోట్ల విలువైన షేర్లను సొంతం చేసుకోనుంది. దీంతో కంపెనీలో ప్రభుత్వ వాటా 48.99 శాతానికి బలపడనున్నట్లు వొడాఫోన్ ఐడియా తాజాగా పేర్కొంది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ప్రభుత్వం వెల్లడించింది. సెప్టెంబర్ 2021 టెలికాం రంగ సంస్కరణలు, మద్దతు ప్యాకేజీకి అనుగుణంగా వేలం బకాయిలను ఈక్విటీ షేర్లుగా మార్చుకునేందుకు నిర్ణయించినట్లు టెలికాం మంత్రిత్వ శాఖ ఫైలింగ్‌లో వెల్లడించింది.

## జిరాక్స్ షాపు నిర్వహాకుడికి రూ.36.19 లక్షల జీఎస్‌టీ నోటీసు .. ?



ఒక చిన్న జిరాక్స్ షాపు నిర్వాహకుడికి ఏకంగా రూ.39.19 లక్షలు చెల్లించాలంటూ జీఎస్టీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశమైంది. నోటీసు అందుకున్న వ్యక్తి ఆందోళనతో అధికారులను సంప్రదించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

విషయంలోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం భరణికం గ్రామానికి చెందిన ఎ. హరికృష్ణ, అదే మండలం వెంకటాపురం గ్రామంలో జిరాక్స్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అతనికి ఇటీవల ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం నుంచి నోటీసు అందింది. అందులో మీరు ఒంగోలులో నడిపిన హనుమాన్ ట్రేడర్స్ కు సంబంధించి రూ.36.19 లక్షల జీఎస్టీ బకాయిలు ఉన్నాయని, వెంటనే చెల్లించకపోతే మీ పేరు మీద ఉన్న 15 సెంట్ల స్థలాన్ని బహిరంగ వేలం వేస్తామని పేర్కొన్నారు. ఈ నోటీసుతో షాక్ తిన్న హరికృష్ణ, శ్రీకాకుళంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ అధికారులను కలిసి తాను ఒంగోలులో ఎటువంటి వ్యాపారం చేయలేదని వివరించాడు. తాను ఒంగోలులో 2008 నుంచి 2015 వరకు ఒక బార్ అండ్ రెస్టారెంట్ లో ఉద్యోగిగా పని చేసినట్లు తెలిపాడు. దీంతో అధికారులు విచారణ చేపట్టగా, హరికృష్ణ పేరు మీద ఒంగోలులో 2018లో తుక్కు వ్యాపారం చేసేందుకు హనుమాన్ ట్రేడర్స్ పేరుతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసి, దాన్ని 2019లో మూసివేసినట్లు గుర్తించారు. ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగ్గొట్టేందుకు హరికృష్ణ పేరు మీద వ్యాపారం నెలకొల్పి మోసం చేసినట్లు అధికారులు తెలుసుకున్నారు. ఈ విషయంపై శ్రీకాకుళం జిల్లా సహాయ కమిషనర్ రాణీమోహన్ మాట్లాడుతూ, హరికృష్ణ చెప్పిన వివరాలను ఒంగోలు పన్నుల అధికారులకు తెలియజేశామని అన్నారు. దీనిపై విచారణ జరుగుతోందని ఆమె వెల్లడించారు.

# సన్‌రైజర్స్, హెచ్‌సీఏ మధ్య ఈ-మొయిల్స్ వివాదం

**పాసుల కోసం హెచ్‌సీఏ బ్లాక్‌మెయిల్ చేస్తోందన్న రైజర్స్**
**ఎస్‌ఆర్‌హెచ్ అభియోగాలను తోసిపుచ్చిన హెచ్‌సీఏ**
**ఒక బాక్సులో 50 టిక్కెట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్న**

హైదరాబాద్ :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అదనపు కాంప్లిమెంటరీ పాసుల కోసం తమను బెదిరిస్తోందని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) యాజమాన్యం ఆరోపించడం దుమారం రేపుతోంది. హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యుల తీరు మారకపోతే తాము హైదరాబాద్ నుంచి వేదిక తరలిస్తామని హెచ్‌సీఏలోని ప్రధాన అధికారికి ఎస్‌ఆర్‌హెచ్ ఈ-మెయిల్ ద్వారా హెచ్చరించినట్టు తెలుస్తోంది. అయితే తమకు ఎస్‌ఆర్‌హెచ్ నుంచి ఎలాంటి మొయిల్ రాలేదని హెచ్‌సీఏ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఎస్‌ఆర్‌హెచ్ అభియోగాలను కూడా తోసిపుచ్చింది. అసలు ఈ వివాదం ఎలా మొదలైందన్న దానిపై పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.
ఉప్పల్ స్టేడియంలో మొత్తం కార్పొరేట్ బాక్సుల సంఖ్య 58. ఇందులో ఒక్కో బాక్సులో అధికారికంగా 20 టిక్కెట్లు జారీ చేస్తారు. కొన్ని సందర్భాల్లో అనధికారికంగా మరో 5 నుంచి 10 టిక్కెట్లు కూడా ముద్రిస్తారని సమాచారం. ఒప్పందం ప్రకారం స్టేడియం మొత్తం సీటింగ్ సామర్థ్యంలో 10 శాతం (3,900) కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు ఎస్‌ఆర్‌హెచ్ ఇవ్వాలి. ఇందులో నుంచి హెచ్‌సీఏ తమ క్లబ్‌లకు 2,832 టిక్కెట్లు ఇస్తుంది. మిగిలినవి వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బందోబస్తు నిర్వహించే పోలీసులకు, సీఎంఓ, మంత్రులు, రాజకీయ ప్రముఖులకు హెచ్‌సీఏ ఇస్తుందని సమాచారం. భారత జట్టు ఆడే మ్యాచ్‌లకు స్టేడియంలోని మొత్తం టిక్కెట్లు హెచ్‌సీఏ ఆధీనంలోనే ఉంటాయి కాబట్టి కాంప్లిమెంటరీ పాసుల పంపకాలు సాఫీగానే జరుగు తాయి. ఐపీఎల్‌కొచ్చేసరికి స్టేడియాన్ని ఎస్‌ఆర్‌హెచ్‌కు అద్దెకు ఇస్తుంది కాబట్టి ఏర్పాట్లు మొదలు టిక్కెట్ల వ్యవహారం మొత్తం ఆ జట్టు యాజమాన్యం చేతిలోనే ఉంటుంది. అయితే, పదేళ్లుగా లేని సమస్య ఇప్పుడు ఉత్పన్నమవడానికి కారణం ఎఫ్12-ఎ బాక్సు టిక్కెట్ల వద్దే మొదలైందని తెలుస్తోంది.
అసలు హెచ్‌సీఏకి ఇచ్చేవి కాకుండా ఎస్‌ఆర్‌హెచ్ ఎన్ని కాంప్లిమెంటరీ పాసులు జారీ చేస్తోంది.. ఎన్ని టిక్కెట్లను అమ్మకానికి పెడుతుందనే దానికి లెక్కా పత్రం లేకపోవడం చర్చనీయాంశమైంది.
ఎస్‌ఆర్‌హెచ్ సోషల్ మీడియా ఖాతాల్లో తప్ప టిక్కెట్ల విక్రయం గురించి ఆ జట్టు యాజమాన్యం ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం అభిమానులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. మ్యాచ్ టిక్కెట్ల ధరలను కూడా డిమాండ్‌ను బట్టి ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో విధంగా నిర్ణయిస్తున్నారని, టిక్కెట్ ?రేట్‌ల పట్ల ఆఖరికి ఎస్‌ఆర్‌హెచ్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కూడా సమాచారం ఇవ్వడం లేదని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి కొత్త యాప్‌లో టిక్కెట్లు విక్రయించడం, వాటి అమ్మకాలపై సమాచారం ఇవ్వకపోవడంపై కూడా అభిమానులు విమర్శలు కురిపిస్తున్నారు. ఇకపోతే స్టేడియంలోని కొన్ని స్టాండ్లలో టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లిన వారికి సీట్లు కూడా దొరకడం లేదని, సామర్థ్యానికి మించి టిక్కెట్లు విక్రయిస్తున్నారని, సదుపాయాలు కూడా బాగా లేవన్న ఆరోపణలు వస్తున్నాయి. మొత్తంగా హెచ్‌సీఏ-ఎసఆర్‌హెచ్ మధ్య మొదలైన కాంప్లిమెంటరీ పాసుల వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి.

# విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ పాన్ ఇండియా సినిమా



హిట్లు, ఫట్లతో సంబంధం లేకుండా దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాలను అభిమానించే సినీ ప్రియులు ఎంతో మంది ఉన్నారు. ఆయన సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి విడుదలయ్యేంత వరకు అభిమానులు ఎదురు చూస్తుంటారు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు ఫ్లాప్ అయిన తర్వాత ఆయన సినిమాల గురించి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఇప్పుడు ఆయన ఫ్యాన్స్ లో జోష్ నింపే అప్డేట్ వచ్చింది. తమిళ స్టార్ విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్నాయి. ఆ వార్తలు నిజమయ్యాయి. దీనికి సంబంధించిన అఫీషియల్ అప్డేట్ ఇప్పుడు వచ్చింది. విజయ్ సేతుపతితో సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రొడక్షన్ హౌస్ 'పూరి కనెక్ట్స్' ప్రకటించింది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# నవ్వులు పూయిస్తున్న యాంకర్ ప్రదీప్ మాచిరాజు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్




యాంకర్ ప్రదీప్ మాచిరాజు '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో హీరోగా మారిన విషయం తెలిసిందే. ఈ మూవీ పర్వాలేదనిపించగా... ఇప్పుడు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే రెండో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా మేకర్స్ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది.ట్రైలర్ చూస్తుంటే ఓ సివిల్ ఇంజనీర్ ఒక పల్లెటూరికి ఓ ప్రాజెక్టు పని మీద వెళతాడు. అక్కడ తాపీ పని వాళ్లతో, ఆ ఊరి వాళ్లతో ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు అనేది చూపించారు. అలాగే ఆ ఊర్లో ఒకే ఒక్క అమ్మాయి ఉండటం, ఆ అమ్మాయితో హీరోకి లవ్, పెళ్లి వంటి ఆసక్తికర కథనంతో సినిమా ఉండబోతుందని తెలుస్తుంది.జబర్దస్త్ కామెడీ షోతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్స్ నితిన్, భరత్‌ల దర్శకత్వంలో, మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కింది. ప్రదీప్ సరసన దీపికా పిల్లి హీరోయిన్‌గా నటించారు. రథన్ సంగీతం అందించారు.

# పద్మభూషణ్ సరైన సమయంలో వచ్చిందనుకుంటున్నా



సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఈ పురస్కారంపై బాలకృష్ణ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదిత్య 369 చిత్రం ఏప్రిల్ 4న పునః విడుదల కానున్న సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. చిత్ర పరిశ్రమలో నటుడిగా, రాజకీయాల్లో శాసనసభ్యుడిగా, ఓటీటీ వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్న బాలకృష్ణ అనేక విషయాలను ఈ సందర్భంగా వివరించారు. పద్మభూషణ్ పురస్కారం ఆలస్యంగా వచ్చిందని చాలామంది అంటున్నారని, కానీ సరైన సమయానికే వచ్చిందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నానని ఆయన అన్నారు. ఆదిత్య 369 లాంటి సినిమాను రూపొందించాలని చాలామంది ప్రయత్నించారని, కొన్ని ప్రారంభించకుండానే ఆగిపోయాయని తెలిపారు. మరికొన్ని ఈ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయాయని చెప్పారు. తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటారని, అందుకే ఆదిత్య 369 లాంటి చిత్రాన్ని అందించగలిగామని పేర్కొన్నారు.

# దేవాలయాలకు వెళ్లినప్పుడు సంప్రదాయ దుస్తులు ధరించాలి



దేశ వ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆలయాల్లో సంప్రదాయ వస్త్రధారణ ఆవశ్యకతపై సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫ్యాషన్ పై ఎంతో దృష్టి పెట్టే రకుల్... ఆధ్యాత్మిక ప్రదేశాలలో ఉన్నప్పుడు సరైన వస్త్రాలను ధరించాలని చెప్పింది. ల్యాక్మే ఫ్యాషన్ వీక్ లో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. పబ్లిక్ ఫిగర్ గా మనం ఏది చేసినా బాధ్యతాయుతంగా చేయాలనేది తన అభిప్రాయమని రకుల్ తెలిపింది. ఫ్యాషన్ విషయానికి వస్తే సందర్భాన్ని బట్టి మన డ్రెస్సింగ్ ఉండాలని చెప్పింది. దేవాలయానికి వెళితే దానికి తగ్గట్టుగా సాంప్రదాయ వస్త్రధారణ ఉండాలని తెలిపింది. జిమ్ కు వెళ్లినప్పుడు వర్కౌట్లకు వీలుగా డ్రెస్సింగ్ వేసుకోవాలని, డిన్నర్ కు వెళ్లినప్పుడు ఆ సందర్భానికి తగ్గట్టుగా డ్రెస్ వేసుకోవాలని సూచించింది. సందర్భానికి అనుగుణంగా పరిధికి లోబడి వస్త్రధారణ ఉండాలని చెప్పింది. ముంబైలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయంలో వస్త్రధారణకు సంబంధించి ఈ జనవరిలో డ్రెస్ కోడ్ ను అమల్లోకి తెచ్చారు. పొట్టి దుస్తులు, మన శరీరాకృతి కనిపింటే వస్త్రాలను నిషేధించారు. భారతీయ సంప్రదాయ వస్త్రాలను మాత్రమే ధరించి ఆలయానికి రావాలని ఆలయ ట్రస్ట్ తెలిపింది. దక్షిణాదిన ఇప్పటికే ఈ డ్రెస్ కోడ్ ను ఆలయాలు అమలు చేస్తున్నాయి.

# 'సర్దార్ 2' కార్తి నట విశ్వరూపం...



2022లో కార్తి హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా 'సర్దార్ 2' వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'ప్రోలాగ్' పేరిట ఓ వీడియోను విడుదల చేశారు. ప్రముఖ నటుడు ఎస్‌జే సూర్యను ప్రతినాయకుడిగా పరిచయం చేస్తూ ఈ వీడియోను పంచుకున్నారు. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. కార్తి సరసన హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు.

# హ్యాండ్ బ్యాగ్ ధర రూ. 3.20లక్షలు



అందానికి అందం ప్రతిభతో పూజా హెగ్డే దశాబ్దం పైగానే కెరీర్ బండిని సజావుగా సాగించింది. ఇటీవల కొన్ని అవకాశాలు చేజారుతున్నా కానీ, తిరిగి కంబ్యాక్ అవుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. పూజా నటించిన యాక్షన్ డ్రామా దేవా (షాహిద్) ఓటీటీలో స్ట్రీమింగుకి వచ్చింది. ఇంతలోనే ప్రచారంలో బిజీగా ఉన్న పూజా ఇదిగో ఇలా కొత్త లుక్కుతో నెటిజనులను కవ్వించింది. ఈసారి ఫ్లోరల్ బొటానిక్ ప్రింటెడ్ గౌనులో బుట్ట బొమ్మ ప్రత్యక్షమైంది. ఇది సమ్మర్ స్పెషల్ డ్రెస్. గింగ్‌హామ్ ప్రింట్ తో 1930ల నుండి జెంజ్ ఫ్యాషన్‌వాదుల్లో చర్చగా మారిన వింటేజ్ లుక్ ఇది, ఎ-లిస్టర్ పూజా హెగ్డే ఈ ఎంపిక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా పూజా అందమైన మినీ డ్రెస్‌ను స్టైల్ చేసిన విధానం ఆకట్టుకుంటోంది. ఇక ఈ డ్రెస్ లో పూజా టోన్డ్ బాడీ అందంగా ఎలివేట్ అవుతోంది. ఇక ఈ మినీ డ్రెస్‌లో పూజా భంగిమలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పూజా హెగ్డే తన తాజా పార్టీ లుక్ స్నాప్‌లను ఇన్‌స్టాలో అందంగా పోస్ట్ చేసింది. ఈ డ్రెస్‌లో అల్టిమేట్ ఐటీ-గర్ల్ వైబ్‌ను వైరల్ చేసింది. మినీ డ్రెస్ ని ఎలివేట్ చేస్తూ టాప్ యాంగిల్ షాట్‌లతో ఫోటోషూట్ ఆద్యంతం రక్తి కట్టించింది. పూజా పర్ఫెక్ట్ గింగమ్ మినీ డ్రెస్ తో రూ. 3,19,000 విలువైన ప్రాడా బ్యాగ్ ని ధరించి కనిపించింది. ఈ లుక్ కోసం పూజా హెగ్డే తెల్లటి సాక్స్ తో బ్లాక్ లోఫర్స్ ని ధరించింది. పూజా ప్రస్తుతం దళపతి విజయ్ సరసన జననాయగన్ చిత్రంలో నటిస్తోంది. రెట్రో, కాంచన 4 లాంటి చిత్రాల్లోను పూజా అవకాశాలు అందుకుంది. ఓ హిందీ చిత్రంలోను నటిస్తోంది.

# మాస్ సాంగ్ తో నందమూరి హీరో..!




ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా చుక్కల చీర అంటూ ఒక మాస్ సాంగ్ రిలీజ్ చేశారు. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. మాస్ సినిమాకు సాంగ్ తో ఇంకాస్త మాస్ అప్పీల్ వచ్చేలా చేశారు. ఈ సాంగ్ లో కళ్యాణ్ రామ్ లుక్, డ్యాన్స్ ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇచ్చేలా ఉన్నాయి. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఒక తల్లి కొడుకుల కథగా వస్తుంది.కళ్యాణ్ రామ్ తన ప్రతి సినిమాతో కొత్త అటెంప్ట్ చేస్తుంటాడు. ఫలితాలతో సంబంధం లేకుండా అతని ప్రయత్నాలు ఉంటాయి. అందులో భాగంగానే ఒక మంచి మాస్ యాక్షన్ కథ విత్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాగా అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో వస్తున్నాడు. సినిమా పట్ల కళ్యాణ్ రామ్ కు ఉన్న అంకితభావం ఏంటన్నది చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అర్జున్ సన్నాఫ్ విజయంతి సినిమా విషయంలో కూడా కళ్యాణ్ రామ్ చాలా కమిటెడ్ గా పనిచేస్తున్నారని తెలుస్తుంది.ఈ సినిమాను అశోక క్రియేషన్స్, ఎన్ టీ ఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో ముప్ప అశోక్ వర్ధన్, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా డిక్లేర్ చేయలేదు. కళ్యాణ్ రామ్ ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. సినిమా నుంచి ప్రమోషనల్ కంటెంట్ కూడా ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది కాబట్టి అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో కళ్యాణ్ రామ్ సూపర్ హిట్ అందుకుంటాడేమో చూడాలి. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా కూడా కళ్యాణ్ రామ్ ప్రతి సినిమాకు చాలా కష్టపడుతుంటాడు. ఈ సినిమాలో కూడా యాక్షన్ పార్ట్ కోసం రిస్కీ సీన్స్ చేశారని తెలుస్తుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆఫ్టర్ లాంగ్ టైం విజయశాంతి ఫైట్స్ కూడా ఫ్యాన్స్ కి సూపర్ కిక్ ఇస్తాయని అంటున్నారు.



# ప్రత్యేక ప్రార్ధనలతో రంజాన్ వేడుకలు



**బండి ఆత్మకూరు,మార్చి 31, (రిపబ్లిక్ న్యూస్):-** మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నెల రోజులపాటు కటోర ఉపవాసాలు దీక్షలు చేసిరంజాన్ పండుగను సోమవారం భక్తి,శ్రద్ధలతో సంతోషంగా జరుపుకున్నారు.రంజాన్ మాసంలో ప్రతీ ముస్లిం ఫిత్ర, జకాత్ చెల్లిస్తారు.ముస్లింలు తనకున్న సంపదలో కొంత ఇతరులకు సహాయం చేస్తారు.తద్వారా నిరుపేదలు కూడసంతోషంగా ఈ పండగను జరుపుకుంటారు.ఈద్గాలలో ఈద్-ఉల్-ఫితర్ నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు.తెలుపుకుంటారు.అనంతరంకుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొంటారు.పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# రబ్బాని బ్రదర్స్ విందుకు.. హాజరైన ఎమ్మెల్యే

## హాజరైన అధికారులు నాయకులు..





**నందికొట్కూరు మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**నందికొట్కూరు పట్టణం మరియు గ్రామాల్లో సోమవారం పవిత్ర రంజాన్ పండుగను సంతోషాల నడుమ మైనారిటీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించిదర్గాల దగ్గర మైనారిటీ సోదరులు చిన్నారులు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు.నందికొట్కూరు పట్టణంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ మరియు రెండవ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందుకు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య,మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి మరియు నాయకులు హాజరై విందును స్వీకరించారు.రబ్బానీ బ్రదర్స్ స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యేకు అల్ హజ్ హాజీ మహబూబ్ సాహెబ్,వైస్ చైర్మన్ రబ్బానీ,కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రబ్బానీ బ్రదర్స్ కు ఆత్మీయ కౌగిలితో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సంప్రదాయ కరమైన రుచికరమైన వంటకాలతో విందును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐలు సుబ్రహ్మణ్యం,ప్రవీణ్ కుమార్ రెడ్డి నాయకులు కాతా రమేష్ రెడ్డి,ప్రసాద రెడ్డి,పలుచాని మహేశ్వర్ రెడ్డి,కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,జమీల్ భాష,సోషల్ మీడియా పసుల శ్రీనివాసులు నాయుడు తదితరులు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# సెలవుల్లో పనిచేసిన రిజిస్ట్రార్ కార్యాలయాలు



**అమరావతిమార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆది, సోమవారాల్లో సెలవు రోజులైనా కూడా పనిచేశాయి. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 30, 31 చివరి రోజులు కావటంతో ఈ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో సిబ్బంది ఉగాది పండుగ, రంజాన్ పండుగ రెండు రోజులు కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్లను నిర్వహించారు. శనివారం అమావాస్య కావటంతో ఆదివారం ఉగాది పండుగ రోజు కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇక సోమవారం రంజాన్ పండుగ రోజు కూడా స్వల్ప సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఉగాది పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల రూపాయల ఆదాయం రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రభుత్వానికి సమకూరింది. ఇందులో 2 కోట్ల ఆదాయం గుంటూరు జిల్లా నుంచి వచ్చింది. సాధారణ రోజుల్లో రోజుకు 30 కోట్లకుపైగా ఆదాయం ప్రభుత్వానికి ప్రతి రోజు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి వస్తుంది. అయితే, ఆ మేర ఆదాయం రాకపోయినప్పటికీ సెలవు రోజుల్లో కొంత మేరకు ఆదాయం వచ్చిన-ట్ల÷టెంది. రెండో రోజున కూడా ఇదే విధంగా 8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజులుకావటంతో టాక్స్ రిటర్న్ లో ఆదాయాలు, ఆస్తుల వివరాలు చూపించే వారు రిజిస్ట్రేషన్లు చేయించుకోవటానికి వెసులుబాటు- కూడా ఈ రెండు రోజులు ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అయితే, రెండు రోజుల్లో కలిపి.. మొత్తంగా రూ.10 కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు-గా తెలుస్తోంది.. సాయంత్రం వరకు రూ.10.90 కోట్ల ఆదాయం వచ్చినట్టు- గణాంకాలు చెబుతున్నాయి.. పూర్తిస్థాయి లెక్కలు తేలే సరికి మరికొంత ఆదయాం సమకూరే అవకాశం ఉందంటు-న్నారు.. మొత్తంగా.. సెలవు రోజుల్లో పనిచేయడంతో రూ.10.90 కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది..

# మాజీ మంత్రి కాకాణికి మరోసారి నోటీసులు



**తిరుపతి,మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):** పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో సోమవారం విచారణకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు. గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మంగళవారం విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# కళా రత్న పత్తి ఓబులయ్యను అభినందించిన

## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నాటక రంగ విభాగంలో కళా రత్న అవార్డును పొందిన టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్యను, మాజీ రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్ అభినందనలు తెలిపారు. టీజీవి కళాక్షేత్రం నాటక రంగానికి ఎన్నో సేవలు అందిస్తుంది అని ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ అన్నారు. పత్తి ఓబులయ్య సేవలకు గుర్తింపుగా ముఖ్యమంత్రి కళారత్న బిరుదుతో పాటు హంస అవార్డు అందించారన్నారు. పత్తి ఓబులయ్య భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని టీజీ కోరారు. టీజీవి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు వివి రమణారెడ్డి, రాజశేఖర్, రాజారత్నం, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, గాండ్ల లక్ష్మన్న, పార్వతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజల సహకారానికి కృతజ్ఞతలు

- రూ.71.47 కోట్లు దాటిన ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు
- ఈ స్థాయిలో వసూలు చేయడం ఇదే తొలిసారి
- నగరపాలక మేనేజర్ చిన్నరాముడు, ఆర్వో ఇశ్రాయేలు





**కర్నూలు ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్):**నగరాభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించాలనే నగరపాలక సంస్థ పిలుపునకు స్పందించి, అత్యధిక సంఖ్యలో బకాయిదారులు పన్నులు చెల్లించి సహకరించిన బకాయిదారులందరికీ నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్వో ఇశ్రాయేలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతోపాటు, సి క్యాంపు, బాలాజీ నగర్, కల్లూరు వార్డు కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్, ఆర్వో మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడు లేనంతగా రూ.71.47 కోట్లు (సాయంత్రం 05:45 వరకు) ఆస్తి ఖాళీ స్థలరుు పన్నులు వసూలు అవ్వడం నగరపాలక యంత్రాంగానికి సరికొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.7.76 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కన్నయ్య జ్ఞాపకార్ధం బాల్ బ్యాట్మెంటన్ పోటీలు...



**కల్లూరు : ప్రతినిధి మార్చి 31 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరం,32వ వార్డ్,ముజఫర్ నగర్ లో ఉగాది పండుగ సందర్భంగా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కన్నయ్య జ్ఞాపకార్ధంగా బాల్ బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు.పోటీలకు స్టార్ ఆఫ్ ఇండియా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు రామకృష్ణ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో ప్రమాదబారినపడి కన్నయ్య మృతి క్రీడాకారుల్లో తీరని దిగ్భ్రాంతిని మిగిలించిందని ఆవేదన చెందారు.క్రీడల పట్ల కన్నయ్య ఎంతో చొరవచూపేవాడని,ప్రతి క్రీడాకారున్ని కలుపుకొని పలుమార్లు క్రీడపోటీలలో పాల్గొనేవాడని గుర్తుచేశారు.కన్నయ్య జ్ఞాపకార్థంగా ముజఫర్ నగర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలు జరుపుతున్న క్రీడాకారులను అభినందించారు.కన్నయ్య పేరుతో అనేక క్రీడాపోటీలు జరిపించాలని సూచించారు.ఈ పోటీలో నాలుగు టీంలు పాల్గొన్నాయని అన్నారు.దాతల సహకారంతో బాల్ బ్యాట్మెంటిన్ పోటీలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు శ్రీనివాసులు,గిరి,శ్యామ్, సుల్తాన్,సీనియర్ బ్యాట్మెన్ క్రిరకారుడు ఆనంద్ మాట్లాడుతూ కల్లూరు మండలంలో క్రీడామైదానం లేక గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు వెనకబడుతున్నారని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహించే విధంగా క్రీడామైదానం ఏర్పాటుచేయాలనీ వారు డిమాండ్ చేశారు.పోటీల్లో ప్రథమ బహుమతి పొందినవారు కె.నాగేంద్ర ప్రథమ స్థానం,శ్రీను రెండవ స్థానం పొందారు.పోటీలకు పరిశీలకులుగా శ్రావణ్,గిరి,కిరణ్,వీరేంద్ర ధను,అఖిల్ ఉన్నారు.

# మామిడి నాగరాజును పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .



**నంద్యాల, మార్చి 31, రిపబ్లిక్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఆర్య వైశ్య ప్రముఖులు, సీనియర్ టీడీపీ నాయకులు మామిడి నాగరాజును నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా పరమార్శించారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయం ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డితో మామిడి నాగరాజు ఆరోగ్యంపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆరా తీశారు. మామిడి నాగరాజు ఇంటికి వెళ్లి నాగరాజు, ఆయన సతీమణి, మాజీ కౌన్సిలర్ ఉషారాణితో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ లో మాట్లాడించారు. నాగరాజు ఆరోగ్యం జాగ్రత్త అని తెలిపి నాగరాజుతో ఫోన్ లో మాట్లాడించి, ఉషారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని ఎంపీ శబరి కి వివరించారు. ఎండాకాలం మొదలైంది నాగరాజు ఆరోగ్యం జాగ్రత్త అని ఎంపీ చెప్పారు.

# జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రత

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా







**నంద్యాల క్రైం, మార్చి 31, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని దర్గా మసీదులు, ఈద్గాల వద్ద పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు చుట్టుపక్కల ప్రదేశాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. రంజాన్ పవిత్రమాసంలో ముస్లిం సోదరులు ఉపవాసంతో అత్యంత భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కు ప్రార్థన చేస్తారు. నేడు రంజాన్ పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు ,దుర్గా మసీదులు ,ఈద్గాల వద్ద ప్రార్థనలు చేపట్టడంతో, ఏ విధమైనటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలు చేపట్టారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com